క్లుప్తంగా

ఘనంగా అమృత్ సరోవర్ వేడుక



సుంకపూరు పెద్ద చెరువు వద్ద జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న స్థానికులు

కోటవురట్ల: ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 79వ స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు చెరువుల్లో అమృత్ సరోవర్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో యండపల్లి, జల్లూరు, సుంకపూరు, తంగేడు, అక్సాహేబుపేట గ్రామాల్లో జరిగిన ఈ వేడుకల్లో ఎంపీడీవో చంద్రశేఖర్, అధికారులు, సిబ్బంది, ఉపాధి కూలీలు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం



సామూహిక వరలక్ష్మి వ్రతం చేస్తున్న మహిళలు

పాయకరావుపేట: మండలంలో కుమారపురంలో అభయాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేపట్టారు. దాన ధర్మ చారిటముల్ ట్రస్టు, వేద సంకల్ప యాత్ర ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో మార్లఫణి భాస్కరరామూర్తి పంతులు 60 మందితో ఈ వ్రతాలు చేయించారు. వీరందరికీ లక్ష్మీదేవి రూపుతోపాటు చీరలను కానుకగా అందించినట్లు ధానధర్మ చారిటముల్ ట్రస్టు వితరణ సభ్యుడు నీలాపు వెంకటరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ధర్మ ప్రచారకులు కొడమటి చినబాబు, నీలాపు అప్పలరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్



విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేస్తున్న కెనరా బ్యాంక్ సిబ్బంది

అచ్యుతాపురం రూరల్: మోసయ్యపేట జెడ్పీ హైస్కూలులో ఐదు నుంచి పదో తరగతి వరకూ ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందించినట్లు కెనరా బ్రాంచ్ మేనేజర్ వాసుదేవ కుమార్ శుక్రవారం తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కెనరా బ్యాంక్ సంస్థ కెనరా విద్యా జ్యోతి పథకం ద్వారా వీరికి తమ బ్యాంక్‌లో ఖాతా తెరిచి స్కాలర్‌షిప్ అందజేశామన్నారు. 5, 6, 7 తరగతుల వారికి రూ.3 వేలు 8, 9, 10 తరగతుల విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున అందించామన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు నరేష్, జోగారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ



సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

మునగపాక: మండలంలోని వాడ్రాపల్లి జెడ్పీ హైస్కూల్‌లో సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ మళ్ల కన్నంనాయుడు తన సొంత నిధులతో దీన్ని ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

3 టిప్పర్ లారీలపై కేసు



పట్టుబడిన టిప్పర్ లారీలు

ఎస్.రాయవరం: అధిక లోడుతో వస్తున్న మూడు టిప్పర్ లారీలపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ విభీషణ రావు శుక్రవారం తెలిపారు. నర్సీపట్నం రోడ్డు నుంచి అడ్డురోడ్డు వైపు వస్తున్న ఆరు లారీలను తనిఖీలు చేయగా, వాటిలో మూడు లారీలు అధిక లోడుతో వస్తున్నట్టు గుర్తించామన్నారు. వీటిని ఆర్టీవో అధికారులకు అప్పగించామన్నారు.

టి.సిరసపల్లి ఎంపీటీసీకి అవమానం

మునగపాక: స్వాతంత్య్ర వేడుకకు సరైన సమాచారం ఇవ్వకుండా తనను టి.సిరసపల్లి పంచాయతీ కార్యదర్శి ఎస్తేర్ అవమానపరిచారని వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ కార్యాలయం వద్ద వేడుకకు హాజరు కావాలని గురువారం రాత్రి 8.22 గంటలకు వాట్సాప్ సందేశం పంపడం ఎంతవరకు సమంజసమన్నారు. కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.



మునగపాకలో విద్యార్థులకు మిఠాయిలు పంచిపెడుతున్న ధర్మశ్రీ, ప్రసాద్ తదితరులు



కోటవురట్ల: కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద వేడుకలో పాల్గొన్న నాయకులు



మునగపాక పోలీసు స్టేషన్ వద్ద పిల్లలకు మిఠాయిలు అందజేస్తున్న ఎస్ఐ ప్రసాదరావు



మునగపాక పీఏసీఎస్ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న పర్సన్ ఇన్‌చార్జి నూకనరసింగరావు

మువ్వన్నెల జెండా రెపరెపలు

- ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం
- వేడుకల్లో పాల్గొన్న సమన్వయకర్త ధర్మశ్రీ



కోటవురట్ల మండల పరిషత్ కార్యాలయం వద్ద వందన సమర్పణ చేస్తున్న ఎంపీపీ అప్పలనాయుడు, అధికారులు



నక్కపల్లి: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండా ఎగుర వేస్తున్న మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ



పాయకరావుపేట: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న అధ్యాపకులు



పాయకరావుపేట: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన జెడ్పీటీసీ, ఎంపీపీ



పాయకరావుపేట: గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన నాయకులు



మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెండాకు సెల్యూట్ చేస్తున్న సమన్వయకర్త ధర్మశ్రీ

మునగపాక: మువ్వన్నెల జెండా మురిపెంగా రెపరెపలాడింది. మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్య్ర వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మునగపాక వైఎస్సార్‌సీపీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండాను వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగధనుల పోరాటం కారణంగా స్వాతంత్య్రం సిద్ధించిందన్నారు. ప్రతి ఒక్కరూ పోరాట స్ఫూర్తిని అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్, జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎస్సీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు పిల్లి అప్పారావు, సర్పంచ్‌లు దిమ్మల అప్పారావు, బొడ్డేడ శ్రీనివాసరావు, కర్రి పెదబ్బాయి, మాజీ వైస్ ఎంపీపీ దొడ్డి వరహా సత్యనారాయణ, ఉమ్మలాడ ఎంపీటీసీలు సూరిశెట్టి రాము, మొల్లేటి కృష్ణవేణి నారాయణరావు, పార్టీ నేతలు బొద్దపు శ్రీరామమూర్తి, ఆడారి కాశీబాబు, కాండ్రేగుల జగన్, అరిగా శ్రీనివాసరావు, చదరం రాము, పెంటకోట సత్యనారాయణ, కోనపల్లి రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు. పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ ప్రసాదరావు, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ జయలక్ష్మి, శాఖా గ్రంథాలయం వద్ద గ్రంథాలయాధికారి వరలక్ష్మి, పీఏసీఎస్ కార్యాలయం వద్ద పర్సన్ ఇన్‌చార్జి విల్లూరి నూకనరసింగరావు, గ్రామీణ యువజన మందిరం వద్ద అధ్యక్షుడు ఆడారి శ్రీకాంత్ తదితరులు పతాకావిష్కరణ చేశారు.

నక్కపల్లి: 79వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జాతీయ జెండా ఎగుర వేశారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నక్కపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నేతల జయరత్నకుమారి, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ సన్నిబాబు, కేజీబీవీ వద్ద ప్రిన్సిపాల్ సలీమా, గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ ఉషారాణి జాతీయ జెండాలు ఆవిష్కరించారు. నక్కపల్లిలో బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు పోలినాటి నానాజీ, పీఏసీఎస్ డైరెక్టర్ కోసూరు శ్రీను జాతీయ జెండా ఆవిష్కరించారు. అన్ని సచివాలయాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండా ఎగుర వేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తహసీల్దార్ ఆర్. నర్సింహమూర్తి, ఎంపీడీవో సీతారామరాజు, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, వైస్ ఎంపీపీ వీసం నానాజీ, ఎంఈవో కుంచం నరేష్, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొప్పిశెట్టి వెంకటేష్, వార్డు సభ్యులు కే దుర్గాప్రసాద్, అల్లాడ కొండ, బంగార్రాజు, పీఏసీఎస్ చైర్మన్ వెలగా శ్రీను నూకరాజు శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద..

స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయవం వద్ద కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ జాతీయ జెండాను ఎగుర వేశారు. మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్య్రం దక్కిందన్నారు. వైస్ ఎంపీపీ వీసం నానాజీ, సర్పంచ్ నేతల రత్నకుమారి, వార్డు సభ్యులు కే దుర్గాప్రసాద్, జీ బంగార్రాజు, అల్లాడ కొండ, సురేష్, ముద్దా శ్రీను, నూకరాజు శర్మ, కే నానాజీ పాల్గొన్నారు.

శ్రీప్రకాష్ విద్యా సంస్థల్లో..

పాయకరావుపేట: శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల్లో 79వ స్వాతంత్య్ర దినోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ ప్రకాష్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.వి.ఎస్.ఎస్. భానుమూర్తి హాజరై మాట్లాడుతూ విద్యార్థులందరూ బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించడంతోపాటు దేశ రక్షణ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఇసరపు పార్వతీ తాతారావు, జెడ్పీటీసీ లంక సూర్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో ఎ.జయప్రకాష్‌రావు, తహసీల్దార్ ఎస్ఏ మహేశ్వర రావు, ఎంఈవో కేఎస్ గాంధీ పాల్గొన్నారు. పాయకరావుపేట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గార ఉషశ్రీ, ఉప సర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మాజీ మండలాధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, సచివాలయ కార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు.

కోటవురట్ల: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, కార్యదర్శి రఘురాం, ఎంఈవో రామారావు పాల్గొన్నారు. తహసీల్దారు తిరుమల బాబు తన కార్యాలయంలో వేడుక జరిపారు. పిల్లలకు మిఠాయిలు పంచారు. కె.వెంకటాపురంలో వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్ సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్, మాజీ సర్పంచ్ పైల శ్రీరామ్మూర్తి, పార్టీ నాయకులు గొల్లు చిట్టిబాబు, గొల్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు. పాములవాకలో జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన వేడుకలలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు క్రీడల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కోటవురట్లలో సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీటీసీ వెంకటసూర్యారావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు శెట్టి రమణ పాల్గొన్నారు.

యలమంచిలి రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. తహసీల్దార్ కే వరహాలు, డీటీ వినయ్ కుమార్, ఆర్ఐలు, వీఆర్వోలు పాల్గొన్నారు. మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, కమిషనర్ బీజేవీఎస్ ప్రసాదరాజు, అధికారులు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోదెపు గోవింద్ జెండా వందనం చేశారు. మాజీ ఎంపీపీ బొద్దపు ఎర్రయ్యదొర, వైఎస్సార్‌సీపీ వార్డు కౌన్సిలర్లు పిట్టా సత్తిబాబు, దూది నర్సింహమూర్తి, రాపేటి సంతోష్, పిల్లా త్రినాథరావు, ఎంపీడీవో కొండలరావు, అధికారులు పాల్గొన్నారు. విద్యా సంస్థల్లో విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్లు, నృత్య ప్రదర్శనలు, కవాతు ఆకట్టుకున్నాయి.

రాంబిల్లి(అచ్యుతాపురం): రాంబిల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ, పలు సంస్థల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. మామిడివాడలోని వైఎస్సార్ సీపీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య్ర పోరాటం, లక్ష్యాల గురించి వివరించారు. కార్యక్రమంలో అరకు పార్లమెంటరీ పార్టీ పరిశీలకుడు బొడ్డేడ ప్రసాద్, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద, పార్టీ యలమంచిలి పట్టణ అధ్యక్షుడు బొద్దపు ఎర్రయ్య దొర, యలమంచిలి మండల అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, నెట్టం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

అచ్యుతాపురం రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కొండకర్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆరుగురు విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన తమ్మిరాజూస్ సంస్థ సభ్యుడు తమ్మిరాజు తిరుమల రావు ప్రోత్సాహకాలు అందజేశారు. హర్షిణికి రూ.3 వేలు, సీతారామ్, తేజేష్విని, రోజా, దేవిశ్రీ, భార్గవిలకు రూ.2 వేలు చొప్పున అందజేశారు. హెచ్ఎం కె.శ్రీనివాసరావు, కె.వి. రమణ, చైర్మన్ చప్పా కృష్ణారావు, ఎంపీటీసీ కట్టుమూరు ధనలక్ష్మిశ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ భక్త సాయిరామ్, దుంగా రమణ పాల్గొన్నారు. చీమలాపల్లి సచివాలయం ఆవరణలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువజన అధ్యక్షుడు సియ్యాద్రి బుజ్జి జెండా ఆవిష్కరణ చేశారు. ఎంపీటీసీ నగిరెడ్డి నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ సియ్యాద్రి బైరాగినాయుడు, మాజీ సర్పంచ్ మామిడి శివ అప్పారావు, జాగారపు అప్పలనాయుడు, సెక్రటరీ లాలం భవాని, హెచ్ఎం వి.వి.ఎస్. రామశర్మ పాల్గొన్నారు. అచ్యుతాపురంలో యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జెండాలు ఎగురవేశారు. ఎంపీపీ కోన సంధ్య బుజ్జి, ఎంఈవో దేవరాయల్, వైద్యాధికారి కె.శ్రావ్య, అధికారులు, అచ్యుతా విద్యా సంస్థల చైర్మన్ పల్లి శేష గిరిరావు పాల్గొన్నారు.

ఎస్.రాయవరం: తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ రమేష్‌బాబు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కేసుబోయిన వెంకటలక్ష్మి, అడ్డురోడ్డులో సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ రామకృష్ణ, గ్రామ సచివాలయాలు వద్ద సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగుర వేశారు. పీఏసీఎస్ కార్యాలయాల వద్ద పర్సన్ ఇన్‌చార్జులు జెండా వందనం చేశారు. ఇన్‌చార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ, ఎస్ఐ విభీషణరావు, వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందు, సర్పంచ్‌లు కర్రి సత్యనారాయణ, శానాపతి శ్రీరాములు, మైలపల్లి శ్రీనివాసరావు, గరగా నూకరాజు, భూపతి అప్పారావు, దారబోయిన గణేష్, ఉద్దండం నాగశ్రీదేవి పాల్గొన్నారు. దార్లపూడి, చినగుమ్ములూరు, వమ్మవరం, గుడివాడ, ధర్మవరం అగ్రహారం పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు, వేషధారణలు అలరించాయి. దార్లపూడి, పెదగుమ్ములూరు పాఠశాలలో దాతలు కంచాలు పంపిణీ చేశారు.



మునగపాక: వెంకటాపురంలో పతాకావిష్కరణ చేస్తున్న సర్పంచ్ తాతాజీ



రాంబిల్లి మండలం మామిడిపాలెం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న కరణం ధర్మశ్రీ



యలమంచిలి ఎంపీడీవో కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్



నక్కపల్లి: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎంపీపీ రత్నం



నక్కపల్లి: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేస్తూ..



నక్కపల్లి: ఎంపీడీవో కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ రత్నం



నక్కపల్లి సచివాలయం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న సర్పంచ్ రత్నకుమారి



యలమంచిలి తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



ఎస్.రాయవరం: చినగుమ్ములూరు పాఠశాలలో పిరమిడ్ విన్యాసాలు



ఎస్.రాయవరం: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా వందనం చేస్తున్న ఎంపీపీ తదితరులు



అచ్యుతాపురం రూరల్: విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న తిరుమలరావు



అచ్యుతాపురం రూరల్: చీమలాపల్లిలో యువజన అధ్యక్షుడు సియ్యాద్రి బుజ్జి జెండా ఆవిష్కరణ



పాయకరావుపేట పోలీసు స్టేషన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీఐ అప్పన్న

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. 48/2015 E.P. 3/2025

Between :

కాళ్ళ వెంకట సత్యనారాయణ .... DHR

And :

అనపర్తి అమ్మాజీ వగైరాలు ... JDRs

వేలం ప్రకటన

పై నెంబరు అమలులో JDRs/ ప్రతివాదులు వలన ఈ నెంబరు DHR/ వాదికి రావలసిన డిక్రీ బాకీ వసూలు చేసుకొనే నిమిత్తం ఈ దిగువ షెడ్యూల్ దాఖలా JDRs/ ప్రతివాదులు తాలూకా స్థిరాస్తిని వేలం వేయు నిమిత్తం **తేది: 03-09-2025కి** వాయిదా అయి వున్నది. కావున వేలంలో పాల్గొనేవారు **తేది: 03-09-2025న ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూల్

(1) విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతము అనకాపల్లి జిల్లా, యలమంచిలి సబ్ రి॥, యలమంచిలి మండలం, రేగుపాలెం గ్రామం, రాజవీధికి పడమర వైపున జిరాయితీ, మెట్టు భూమి, సర్వే నెం. 121/1, 175 చదరపు గజములు (146.31 Sq. meters) ఖాళీ స్థలం **కొలతలు: తూర్పు, పడమరలకు:** 45 అడుగులు (13.710 Meters), **ఉత్తర దక్షిణములకు:** 35 అడుగులు (10.663 Meters) బిల్డప్ ఏరియా గల ఆస్తికి కొలతలు. **తూర్పు, పడమరలకు:** 35 అడుగులు (10.663 Meters), **ఉత్తర దక్షిణములకు:** 25 అడుగులు (7.616 Meters) మరియు మొత్తము 875 చదరపు అడుగులు (81.28 Sq.Meters) గల RCC స్లాబ్, ఎస్సెస్‌మెంట్ నెం: 287కు గల యింటికి **హద్దులు: తూర్పు:** పైల అచ్చులు గారి ఇల్లు, **దక్షిణం:** రామాలయం, **పడమర:** కోసూరు తాతలు గారి ఇల్లు, **ఉత్తరం:** కన్నూరి చినబుల్లి గారి ఇల్లు – హద్దులు మధ్యస్థమైన ఖాళీ స్థలం, అందున స్లాబ్ ఇల్లు షెడ్యూల్ ఆస్తి అయి వున్నది.

DHR Value	: Rs. 5,00,000/-
Amin Value	: Rs. 7,00,000/-
Market Value	: Rs. 9,17,000/-

కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

రాజాన గోవిందరావు,
అడ్వకేటు, యలమంచిలి
సెల్ నెం. 9848460118

యలమంచిలి
తేది: 15-08-2025

దళితులపై దాడులకు నిరసన



నిరసన నిర్వహిస్తున్న దృశ్యం

పాయకరావుపేట: దేశ వ్యాప్తంగా దళితులపైన దాడులను ఖండిస్తూ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద దళిత బహుజన పార్టీ నాయకులు నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ ఎన్‌డీఏ ప్రభుత్వంలో దళితులపైన హత్యాచారాలు, దాడులు జరుగుతున్నా మనువాద పాలకులు పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకురాలు దాసరి అన్నపూర్ణ, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, పాయకరావుపేట అసెంబ్లీ ఇన్‌చార్జ్ బడుగు అచ్చారావు, తుని అసెంబ్లీ ఇన్‌చార్జ్ సాక రాధాకృష్ణ, కోటనందురూ మండల అధ్యక్షుడు దుతుర్తి సతీష్, మండల శాఖ కన్వీనర్ యాదగిరి నానాజీ, నాయకురాలు మద్దా ఏసురత్నం పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు పురస్కారాలు



హోంమంత్రి నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న సీఐ ధనుంజయరావు, కానిస్టేబుల్ మోహన్‌రావు, వీఆర్వో వెంకట రాంబాబు, హోంగార్డు రాజు, ఆశా కార్యకర్త సీతామహాలక్ష్మి

మునగపాక/పాయకరావుపేట/ఎస్.రాయవరం/యలమంచిలి రూరల్: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా అనకాపల్లిలో హోం మంత్రి అనిత నుంచి శుక్రవారం పలువురు అధికారులు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. యలమంచిలి లా అండ్ ఆర్డర్ సీఐ ఎస్ ధనుంజయరావు, పాయకరావుపేట పోలీసు స్టేషన్ కానిస్టేబుల్ మోహన్‌రావు, హోంగార్డు రాజు, ఎస్.రాయవరం మండలం జేవీ పాలెం వీఆర్వో వీసం వెంకటరాంబాబు, పెట్టుగోళ్లపల్లి సచివాలయ కార్యదర్శి సురేష్, మునగపాక మండలం ఒంపోలుకు చెందిన ఆశ కార్యకర్త జామి సీతామహాలక్ష్మి ఉత్తమ అవార్డులు, ప్రశంసా పత్రాలు స్వీకరించారు. వీరిని కలెక్టర్ విజయకృష్ణన్, జేసీ, ఎస్పీ అభినందించారు.

విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలి



విద్యార్థిని నవ్యశ్రీని పరామర్శించిన సీఐటీయూ నాయకుడు రాము

అచ్యుతాపురం రూరల్: మోసయ్యపేట జెడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థిని ఉరుము నవ్యశ్రీకి మెరుగైన వైద్యం అందించాలని సీఐటీయూ నాయకుడు రొంగలి రాము కోరారు. పంద్రాగస్టులో భాగంగా ఈ నెల 13న ఆటల పోటీల్లో తోటి విద్యార్థులు ఒక్కసారిగా ఆమెపై పడటంతో కుడి చేయి విరిగి ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నవ్యశ్రీ తల్లిదండ్రులకు ఆర్థిక స్థోమత లేనందున విద్యాశాఖ అధికారులు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. శుక్రవారం ఆయన చిన్నారిని పరామర్శించారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

పాయకరావుపేట డివిజన్ :
9951602901

Office mail : sakshiadvtvsp@gmail.com